వసతి గృహాల విద్యార్థులకు..

నాణ్యమైన భోజనం అందించాలి

- తాజా కూరగాయలతోనే వంటలు సిద్ధం చేయాలి
- హాస్టళ్ల పరిశీలనలో అదనపు కలెక్టర్ మధుసూదన్
- ఖమ్మంలో హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు

ఖమ్మంలోని రెస్టారెంట్‌లో తనిఖీలు చేస్తున్న అదనపు కలెక్టర్

ఖమ్మంలోని బీసీ వసతి గృహంలో చింతపండును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మామిళ్లగూడెం/ ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 26: సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అధికారులను ఆదేశించారు. తాజా కూరగాయలతోనే వంటలు సిద్ధంచేయాలని సూచించారు. ఖమ్మం ముస్తాఫానగర్‌లోని బీసీ వెల్ఫేర్ బాలుర వసతిగృహాన్ని బుధవారం ఆయన ఆస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లోని సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 'తరగతులు ప్రారంభమయ్యాయా? పుస్తకాలు, యూనిఫాం అందాయా?' అనే వివరాలు తెలుసుకున్నారు. 'హాస్టళ్లలో అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా? కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారాలు అందిస్తున్నారా? లేదా?' అనే వివరాల గురించి వాకబు చేశారు. అనంతరం హాస్టల్ పరిసరాలు, మరుగుదొడ్లు, వంట గదులు, స్టోర్ రూములు వంటివి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టల్ లోపలి, బయటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు..

జిల్లాలో హోటళ్లు, రెస్టారెంట్లలో ప్రజలకు నాసిరకం ఆహారాన్ని అందించి వారి ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ హెచ్చరించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్‌తో కలిసి ఖమ్మంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, జనరల్ స్టోర్లను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, కిచెన్ పరిసరాలు, సరుకులు, రిఫ్రిజిరేటర్లలోని నిల్వ పదార్థాలు పరిశీలించారు. ఆహార పదార్థాల ప్యాకెట్లపై ఉన్న కాల పరిమితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలపరిమితి దాటిన పదార్థాలు వినియోగించకూడదని, శుభ్రతను పాటించాలని సూచించారు. రుచి కోసం హానికర రసాయనాలు వినియోగించి ప్రజల ఆరోగ్యం దెబ్బతినెలా ఉంటే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తహసీల్దార్లు, సంబంధిత అధికారులు నిత్యం తనిఖీలు చేస్తారని అన్నారు. ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, ఆర్ఐలు రమేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు వ్యాయామం ఎంతో అవసరం

పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి చదువుతోపాటు వ్యాయామం కూడా ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ పేర్కొన్నారు. ఖమ్మంలోని జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన వ్యాయామ విద్య ఉపాధ్యాయుల ఒక్క రోజు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు వ్యాయామం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. పిల్లలను తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయులు పునాది లాంటి వారన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికితీయాలని సూచించారు. అధికారులు సోమశేఖరశర్మ, వినోద్, సునీల్‌రెడ్డి, మూర్తి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో యువతిని వేధిస్తున్న యువకుడి అరెస్టు

మామిళ్లగూడెం, జూన్ 26: సోషల్ మీడియాలో ఫేక్ ఐడీ సృష్టించి మార్ఫింగ్ ఫొటోలు పెట్టి ఓ యువతిని వేధిస్తున్న యువకుడిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఖమ్మంలో బుధవారం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కల్లూరు మండలం వెన్నవెల్లి గ్రామానికి చెందిన వాకదాని వెంకటకృష్ణ అనే విద్యార్థి ఓ యువతి పేరు మీద ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేశాడు. సదురు యువతి ఒరిజినల్ అకౌంట్ నుంచి ఆమె ఫొటోలను సేకరించి తాను క్రియేట్ చేసిన తప్పుడు అకౌంట్‌లో పోస్టు చేస్తున్నాడు. ఈ విషయాన్ని యువతి కుటుంబ సభ్యులు గమనించి ఆన్‌లైన్ ద్వారానే సదరు యువకుడిని ప్రశ్నించారు. దీంతో అతను మరింతగా వేధించడం మొదలు పెట్టాడు. ఆ యువతి ఫొటోలను మార్ఫింగ్ చేసి వాటిని ఆమె బంధువులకు, కుటుంబ సభ్యులకు పోస్ట్ చేశాడు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు అతడిని మరోసారి హెచ్చరించినా అతడు తన తీరు మార్చుకోలేదు. పైగా ఆ యువతి ఫొటోలను అశ్లీల చిత్రాలుగా మార్చి ఆ ఫేక్ అకౌంట్‌లో పోస్ట్ చేశాడు. వాటిని ఆమె కుటుంబ సభ్యులకు, బంధువులకు పంపాడు. ఇతడి వేధింపులకు విసుగుచెందిన ఆ యువతి కుటుంబ సభ్యులు గత నెల 25న సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నిందితుడిని అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిదర్ ఆధ్వర్యంలో ఎస్ఐ రంజిత్‌కుమార్, అతడి సిబ్బంది సంతోశ్‌కుమార్, కృష్ణరావు ఈ కేసును దర్యాప్తు చేశారు. కేసును ఛేదించిన బృందాన్ని సీపీ సునీల్‌దత్ అభినందించారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

- పీహెచ్‌సీ వద్ద కుటుంబీకుల ఆందోళన
- పంచాయతీ సెక్రటరీపై దాడికి యత్నం

అన్నపురెడ్డిపల్లి, జూన్ 26: విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందాడు. కుటుంబీకులు ఆందోళనకు దిగారు. వారు తెలిపిన వివరాలు.. అన్నపురెడ్డిపల్లి మండలంలోని కోయ కట్టుగూడెం గ్రామానికి చెందిన ఎరిదేశి భద్రయ్య(23) నిరుపేద కూలీ. గుంపెన పంచాయతీకి చెందిన తాగు నీటి మోటర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే పని ఉందంటూ కూలి కింద అతడిని ఇంటి వద్ద నుంచి మద్దుకూరుకు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ రమేష్ బుధవారం తీసుకువెళ్లాడు. మోటర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే క్రమంలో, విద్యుత్ వైర్లను భద్రయ్య చేతితో పట్టుకుని పైకి విసిరాడు. అవి 11 కేవీ లైన్‌కు తగలడంతో భద్రయ్యకు షాక్ తగిలి గాయాలయ్యాయి. అతడిని స్థానికులు ఎర్రగుంట పీహెచ్‌సీకి తరలించారు. వైద్య సిబ్బంది పరీక్షించి, అతడు అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. భద్రయ్య కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆ వైద్యశాల వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. అక్కడే ఓ గదిలో ఉన్న పంచాయతీ సెక్రటరీపై దాడికి యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఆ తర్వాత, న్యాయం చేయాలంటూ ఎర్రగుంట జాతీయ రహదారిపై ఆందోళనకారులు బైఠాయించారు. వారితో కొత్తగూడెం డీఎస్పీ రహమాన్ మాట్లాడి శాంతింపజేశారు.

అసాంజేకు విముక్తి

స్వదేశం చేరుకున్న వికీలీక్స్ వ్యవస్థాపకుడు

కాన్‌బెర్రా, జూన్ 26: సైనిక రహస్యాలతో పాటు పలు దేశాల అంతర్గత విషయాలను బట్టబయలు చేసి అగ్రదేశాలకు సైతం వణుకు పుట్టించిన వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజే కథ సుఖాంతమైంది. ఐదేండ్లకుపైగా లండన్ జైల్లో గడిపిన అసాంజే బుధవారం ఎట్టకేలకు తన స్వదేశం ఆస్ట్రేలియా చేరుకున్నారు. అమెరికా సైనిక రహస్యాలను ప్రచురించిన నేరానికి బుధవారం మరియానా దీవుల రాజధాని సైపాన్‌లో అమెరికా జిల్లా కోర్టులో అసాంజేపై విచారణ జరిగింది. ముందస్తు ఒప్పందం ప్రకారం.. ఇప్పటికే జైలు జీవితం గడిపిన అసాంజేను విడుదల చేశారు. విచారణ నిమిత్తం లండన్ నుంచి సైపాన్ నగరానికి చార్టెర్డ్ ఫ్లయిట్‌లో వెళ్లిన అసాంజే.. అదే విమానంలో ఆస్ట్రేలియా చేరుకున్నారు. అసాంజేకు తోడుగా అమెరికాలో ఆస్ట్రేలియన్ రాయబారి, కెవిన్ రూడ్, బ్రిటన్‌లో ఆస్ట్రేలియా హైకమిషనర్ స్టీఫెన్ స్మిత్ వెళ్లారు. అసాంజే విడుదలలో వీరిద్దరూ కీలకపాత్రలు పోషించారు. వికీలీక్స్ పనులు కొనసాగుతాయని, వాక్ స్వాతంత్ర్యం, ప్రభుత్వంలో పారదర్శకత కోసం అసాంజే ముందుకు సాగుతారని ఆయన తరపు న్యాయవాది బారీ పొల్లాక్ చెప్పారు.

విద్యాసంస్థలో హిజాబ్‌పై నిషేధం సబబే

అది ప్రాథమిక హక్కు కాదు: బాంబే హైకోర్టు

ముంబై: విద్యార్థినుల బురఖా, హిజాబ్ ధారణపై బాంబే హైకోర్టు కీలక తీర్పు చెప్పింది. బురఖా, హిజాబ్‌లపై ఒక విద్యా సంస్థ విధించిన నిషేధాన్ని బాంబే హైకోర్టు సమర్థిస్తూ, అది ప్రాథమిక హక్కుల ఉల్లంఘన ఎంతమాత్రం కాదని స్పష్టం చేసింది. ఒక విద్యా సంస్థను క్రమశిక్షణతో నిర్వహించడంలో భాగంగా విధించిన డ్రెస్ కోడ్ అమలు చేయడం కాలేజీ ప్రాథమిక హక్కు అని డివిజన్ బెంచ్ జస్టిస్‌లు ఏఎస్ చందూర్కర్, రాజేశ్ పాటిల్ బుధవారం తీర్పు చెప్పారు. కాలేజీ విధించిన డ్రెస్ కోడ్‌ను కులం, మతంతో సంబంధం లేకుండా అందరి విద్యార్థులకు అమలు చేయాల్సిందేనని పేర్కొంది.

రైళ్లలో పశువుల మాదిరి ప్రయాణం సిగ్గుచేటు

ముంబై రైళ్లలో దుస్థితిపై బాంబే హైకోర్టు వ్యాఖ్య

ముంబై : ముంబైలోని లోకల్ రైళ్లలో ప్రయాణికులు జంతువుల మాదిరిగా ప్రయాణిస్తుండటం సిగ్గుచేటు అని ఓ పిల్‌పై విచారణ సందర్భంగా బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్ చాలా తీవ్రమైన సమస్యను లేవనెత్తారని, దీనిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రైల్వే శాఖను ఆదేశించింది. ప్రయాణికుల సౌకర్యం కోసం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ అఫిడవిట్లు దాఖలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.

నిత్య పెండ్లి కుమార్తెకు హెచ్ఐవీ పాజిటివ్

బాధిత భర్తల కోసం రెండు రాష్ట్రాల్లో పోలీసుల గాలింపు

ఉద్ధమ్‌సింగ్ నగర్, జూన్ 26: దొంగ పెళ్లి చేసుకుని నగలు, నగదుతో పరారై పెండ్లి కొడుకులను మోసం చేసిన నిత్య పెళ్లి కూతురికి హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో అధికారులు ఆమెను గతంలో పెండ్లి చేసుకున్న వారి కోసం వేట ప్రారంభించారు. ఉత్తరాఖండ్‌లోని యూఎస్ నగర్ జిల్లాకు చెందిన 20 ఏండ్ల మహిళ యూపీ, ఉత్తరాఖండ్‌లలో పెళ్లి పేరుతో పలువురిని మోసగించింది. మే 6న యూపీ పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి ముజఫర్‌నగర్ జైలుకు తరలించారు. అక్కడ ఆమెకు వైద్య పరీక్షలు చేయగా, హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.. ఆమె ఆ వ్యాధిని గతంలో ఎంతమందికి వ్యాపింపచేసిందోనని పాత పెండ్లి కొడుకుల కోసం యూపీ పోలీసులు వేట ప్రారంభించారు.

పుణెలో ఇద్దరికి జికా వైరస్

పుణె, జూన్ 26: మహారాష్ట్రలోని పుణెలో 46 ఏండ్ల వైద్యుడు, అతడి కుమార్తెకు జికా వైరస్ సోకింది. అయితే, వారిద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని నగర మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య అధికారి ఒకరు బుధవారం తెలిపారు. నగరంలో రెండు కేసులు నమోదుకావటంతో, ఆరోగ్య విభాగం సిబ్బంది చర్యలు చేపట్టింది. ప్రభావిత ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నది. ముఖ్యంగా గర్భిణిల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. జూన్ 21న అతడి రక్త నమూనాల్ని పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపగా, జికా వైరస్ పాజిటివ్ అని తేలింది.

ముగ్గురు ఉగ్రవాదులు హతం

జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

జమ్ము: జమ్ముకశ్మీరులోని దోడా జిల్లాలో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య గండోహ్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇటీవల లోయలో సైన్యం, పోలీసులపై జరిగిన దాడుల్లో ఈ ఉగ్రవాదులకు ప్రమేయం ఉన్నట్లు పోలీసులు చెప్పారు. ఎం4 కార్బైన్ సహా పెద్ద ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వరుస ఉగ్రవాద దాడుల నేపథ్యంలో దోడా, రాజౌరీ, పూంఛ్ ప్రాంతాల్లో ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమాలను పెంచారు.

హ్యాకర్ల చేతిలో బీఎస్ఎన్ఎల్ డాటా

డార్క్‌వెబ్‌లో అమ్మకానికి...

న్యూఢిల్లీ: ప్రభుత్వ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోసారి సైబర్ నేరగాళ్ల బారిన పడింది. దానికి సంబంధించిన డాటా పెద్ద యెత్తున హ్యాకర్ల చేతికి చిక్కింది. దీనితో పాటు ఆసియాలోని మరో 10 టెలికం కంపెనీల డాటాను సైతం వారు చేజిక్కించుకున్నారు. బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల డాటాను చేజిక్కించుకున్న కైబర్ ఫాంటమ్ అన్న హ్యాకర్ డార్క్ వెబ్‌లో బెదిరింపులకు దిగాడు. ఈ డాటా బయటివారి చేతుల్లోకి వెళ్లకుండా ఉండాలంటే ముందు మీరే కొనుక్కోండని బీఎస్ఎన్ఎల్‌కు ఆఫర్ ఇస్తూ 24 గంటలు గడువిచ్చాడు. ఈ హ్యాకర్ బీఎస్ఎన్ఎల్‌కు చెందిన ఐఎంఎస్ఐ రికార్డులు, సిమ్ వివరాలు, హోమ్ లొకేషన్ రిజిస్టర్, డీపీ సెక్యూరిటీ కీ డాటా, లాగిన్ వివరాలు హ్యాక్ చేశాడు. కాగా, 2023లో సైతం బీఎస్ఎన్ఎల్‌కు చెందిన 29 లక్షల మంది వినియోగదార్ల డాటా లీక్ అయ్యింది.

గోల్డీ బ్రార్‌పై 10 లక్షల రివార్డు: ఎన్ఐఏ

న్యూఢిల్లీ: కెనడా కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాది గోల్డీ బ్రార్‌పై ఎన్ఐఏ రూ.10 లక్షల రివార్డు ప్రకటించింది. ఆయన గురించిన సమాచారం అందిస్తే బహుమతిగా ఇస్తామని తెలిపింది. దోపిడీ, కాల్పుల కేసులో నిందితుడైన గోల్డీ బ్రార్ సహా చరుడైన గోల్డీ ధిల్లాన్ ఆచూకీ కోసం సైతం 10 లక్షల రివార్డును ప్రకటించింది. ఈ ఇద్దరు నిందితులు ఈ ఏడాది మార్చి 8న చండీగఢ్‌లోని ఒక వ్యాపారవేత్తను దోపిడీ చేసే క్రమంలో ఆయన ఇంటిపై కాల్పులు జరిపిన కేసుల్లో నిందితులని ఎన్ఐఏ తెలిపింది. వీరి గురించి తెలిసిన వారు ఫోన్ నెంబర్ 011-24368800, వాట్సాప్, టెలిగ్రామ్ 7743002947కు సమాచారం అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చండీగఢ్ బ్రాంచ్ ఆఫీస్ ఒక ప్రకటనలో పేర్కొంది.

నాటో చీఫ్‌గా నెదర్లాండ్స్ ప్రధాని

న్యూఢిల్లీ: 30 దేశాలతో కూడిన నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) కొత్త చీఫ్‌గా నెదర్లాండ్స్ ప్రధాని మార్క్ రుట్టే బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు నాటో కూటమి బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కూటమిలో ప్రధాన దేశమైన అమెరికా ఆధ్వర్యంలో వాషింగ్టన్‌లో జరగనున్న ప్రధాన శిఖరాగ్ర సమావేశానికి ముందు అక్టోబర్ 1న ప్రస్తుతం సెక్రటరీ జనరల్‌గా ఉన్న జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ స్థానంలో రుట్టే బాధ్యతలు చేపడతారని వెల్లడించింది.

వివాహిత మహిళలకు ఉద్యోగాల నిరాకరణ

- ఫాక్స్‌కాన్ ఇండియా నిర్వాకం
- నివేదిక కోరిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ: తమిళనాడులోని శ్రీపెరుంబుదూరులో ఉన్న ఫాక్స్‌కాన్ ఇండియా ఆపిల్ ఐఫోన్ ప్లాంట్‌లో వివాహిత మహిళలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని వచ్చిన వార్తలపై కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ స్పందించింది. దీనిపై సవివరమైన నివేదికను సమర్పించాలని రాష్ట్ర కార్మిక శాఖను కోరింది. ఉద్యోగ నియామకాల ప్రక్రియలో స్త్రీ, పురుష కార్మికుల మధ్య ఎటువంటి వివక్ష మాపరాదని గుర్తు చేసింది. ఐఫోన్ అసెంబ్లీ ప్లాంట్‌లో వివాహిత మహిళలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఓ వార్తా సంస్థ సర్వేలో వెల్లడైంది. వివాహిత మహిళలకు కుటుంబ బాధ్యతలు ఎక్కువగా ఉంటాయని, అందుకే వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదని తెలిసింది. ఫాక్స్‌కాన్ ముందుగానే అభ్యర్థుల వివరాలను తెలుసుకుని, వివాహిత మహిళలను పక్కన పెడుతున్నట్లు స్పష్టమైంది.



వరంగల్ జిల్లా
పివిఆర్ యస్ఆర్ - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
రాధిక - వరంగల్ (3డి తెలుగు)
వెంకట్రామ ఎ/సి - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
అమృత ఎ/సి - హన్మకొండ
అశోక - హన్మకొండ (3డి)
భవాని 70 ఎ/సి - కాజీపేట్
శాంభవి 70 ఎ/సి - కాజీపేట్
దేవి - జనగాం (3డి తెలుగు)
ప్రర్ణ కళామందిర్ - జనగాం
కృష్ణ కళామందిర్ - జనగాం
ముకుంద్ - మహబూబాబాద్
లక్ష్మి ఎ/సి - మహబూబాబాద్
సూర్యకళామందిర్ - మహబూబాబాద్(3డి తెలుగు)
జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
జయడీలక్స్ ఎ/సి - పరకాల
కాకతీయ ఎ/సి - పరకాల
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
అనంద్ ఎ/సి - భూపాలపల్లి
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
అశ్విని కళామందిర్ - తొర్రూర్
బాలాజీ ఎ/సి - ములుగు
తిరుమల ఎ/సి - ములుగు
విజికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్యకళామందిర్ - నేక్కొండ
నారాయణ - హనుమకొండ
లక్ష్మి 70 ఎ/సి - మరిపెడ
శాంతి 70 ఎ/సి - మరిపెడ
సవీసినిమా - రాయన్‌కమలాపూర్
మోహన్ ఎ/సి - కేసముద్రం
తిరుమల ఎ/సి - పాలకుర్తి
భారతీయ - వర్ధన్నపేట్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం జిల్లా
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
సాయిరామ్ - ఖమ్మం (3డితెలుగు)
తిరుమల - ఖమ్మం (3డి)
సివిఎన్‌సినిమా - ఖమ్మం
కెపియస్ అదిత్య - ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం (3డి)
SVC పూర్ణ - కొత్తగూడెం(3డి తెలుగు)
మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
వెంకటేశ్వర - పాల్వంచ
తౌర్ ఎ/సి - పాల్వంచ
ఉదయభాస్కర్ - భద్రాచలం(3డి తెలుగు)
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
కళాంజలి ఎ/సి - ఇల్లందు
లలిత 70 ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
వాసవి 70 ఎ/సి - వైరా
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
శాంతి 70 ఎ/సి - మధిర
సీతారామ - మణుగూర్(3డి)
సత్యభాస్కర్ - మణుగూర్
సాయిబాలజీ - నేలకొండపల్లి
లక్ష్మీసర్పింహ - ఎన్కూరు
శ్రీదుర్గ కళామందిర్ - బోనకల్
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
బాలాజీ ఎ/సి - దమ్మపేట్
వెంకట్రామ - తాల్లాడ
జగదాంబ - వెంకటాపురం
లక్ష్మీ సినీప్లెక్స్ - కల్లూరు

కరీంనగర్ జిల్లా
మమత - కరీంనగర్(3డి)
తిరుమల ఎ/సి - కరీంనగర్
వెంకటేశ్వర - కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్(3డి)
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాఎ/ర ఎ/సి - కరీంనగర్
శ్రీరామ ఎ/సి - జగిత్యాల
బాలాజీ - జగిత్యాల (3డి)
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
న్యూఅశోక - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల(3డి)
విమల ఎ/సి - సిరిసిల్ల
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
మురళీ డీలక్స్ - జమ్మికుంట
సంగీత ఎ/సి- పెద్దపల్లి (3డి)
శవరామకృష్ణ - వేములవాడ
నటరాజ్ - హుజూరాబాద్
లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
వికెఎం ఎ/సి - హుస్నాబాద్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మీ ఎ/సి - మెట్‌పల్లి
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్
యస్ఆర్ శ్రీనివాస - మంథని

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్(3డి తెలుగు)
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్(హిందీ)
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రియా డీలక్స్ - కామారెడ్డి
ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి
దర్శన్ - కామారెడ్డి (3డి తెలుగు)
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
బృందావన్ ఎ/సి - ఆర్మూర్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
సుదర్శన్ ఎ/సి - భీంగల్
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
వెంకటేశ్వర 70 ఎ/సి - పిట్లం
పరమేశ్వరి - బిచుకుంద
రామ్‌ప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్ (3డితెలుగు)
సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్
పరమేశ్వరి ఎ/సి - షాద్‌నగర్
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి
శ్రీరామ - వనపర్తి (3డి)
SVC సినిమాస్ - గద్వాల్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
SVC సినిమాస్ - గద్వాల్(3డి తెలుగు)
శ్రీరమణ - నాగర్‌కర్నూల్
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
మనోహర్ - నారాయణపేట్
మహేశ్వరి - నారాయణపేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
పార్థసారథి ఎ/సి - కల్వకుర్తి
రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర
వెంకటరమణ - మక్తల్
శ్రీమాధవ్ ఎ/సి- ఐజా
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్
వసయాంభ - ముక్తిపాడు
వెంకటేశ్వర స్క్రీన్1 - ఆమన్‌గల్
వెంకటేశ్వర స్క్రీన్2 - ఆమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్

నల్గొండ జిల్లా
తిరుమల 70 ఎ/సి - నల్గొండ
పివిఎన్ 70 ఎ/సి - నల్గొండ
నటరాజ్ 70 ఎ/సి - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ (3డి)
శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ
వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ (3డి తెలుగు)
రంగ 70 ఎ/సి - కోదాడ
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
జిహెచ్ఆర్ ఎ/సి - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి
భద్రాత్రి ఎ/సి - భువనగిరి
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
నవ్య 70 ఎ/సి - సూర్యాపేట్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
రామకృష్ణ ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - హుజూర్‌నగర్
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అంజిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్
మల్లేశ్వరి ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
పద్మావతి ఎ/సి - దామర్లచర్ల
వెంకటరామ - నేరేడ్‌చర్ల
సుజన 70 ఎ/సి - చిట్యాల
సత్యనారాయణ - చండూర్
వెంకటేశ్వర - వలిగొండ
విజయలక్ష్మి ఎ/సి - నాంపల్లి

అదిలాబాద్ జిల్లా
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
నటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్ (హిందీ)
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల(3డితెలుగు)
నారాయణ - నిర్మల్ (3డితెలుగు)
తిరుమల ఎ/సి - నిర్మల్
SVC జెమిని - మంచిర్యాల(3డి తెలుగు)
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
ఏషియన్ రామకృష్ణ - బెల్లంపల్లి
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
శ్రీనివాస ఎ/సి - చెన్నూర్
మహానంద - లక్సెట్టిపేట్
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్
రాఘవేంద్ర - జైన్నారం

మెదక్ జిల్లా
సాయిదత్త 70 - మెదక్(3డితెలుగు)
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి
సితార 70 ఎ/సి - సంగారెడ్డి
Fully Renovated
ఏషియన్ మహేశ్వరి - జహీరాబాద్
మోహన్ ఎ/సి - జహీరాబాద్
బాలాజీ 70 ఎ/సి - సిద్దిపేట్
వెంకటేశ్వర - సిద్దిపేట్ (3డి)
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట్
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్
ఏషియన్ మహేశ్వరి - సదాశివపేట్
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
Fully Renovated
పంతోష్